తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాదాద్రి భువనగిరి
సోమవారం
03 మార్చి 2025
పేజీలు : 8

## భూమి, విముక్తి పోరాటాల
# వారసత్వంతో ముందుకెళ్లాలి

### గాదే శ్రీనివాసరెడ్డి 43 వ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి..



**మిర్యాలగూడ మార్చి 2 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో భూమి విముక్తి పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మిర్యాలగూడ పట్టణంలో అమరవీరుడు గాదే శ్రీనివాస్ రెడ్డి 43 వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు మిర్యాలగూడ ప్రాంతంలో పేద ప్రజనికానికి భూమి దక్కాలని ఎర్రజెండా నాయకత్వాన ప్రతి పేదవాడీ కోసం జరిగిన మహోత్తర భూ పోరాటంలో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని ధారబోసినటువంటి కామ్రేడ్ గాదే శ్రీనివాస్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి సిపిఎం పార్టీ కార్యకర్తలంతా అహర్నిశలు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు.పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత%శీ% చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని మోడీ పరివారం భావించారని కానీ భవిష్యత్తులో ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు. ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిన స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగా ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రవి నాయక్ మల్లు గౌతమ్ రెడ్డి, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు, శీనన్న గారి సహచరి గాదె పద్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి అరుణ, నాయకులు గాయం వీరారెడ్డి బ్రహ్మచారి, వినోద్ నాయక్, మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా
# కలిసిన ఊరె లక్ష్మణ్

### నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని సిఎం రేవంత్ కు విజ్ఞప్తి చేసిన ఊరె లక్ష్మణ్



**కొండమల్లేపల్లి, మార్చి 2 (జనంసాక్షి) :** పార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇస్తామని కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి గతంలో అవకాశాలు రాలేదు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తామని వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది. మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. మార్చి 10వ తేదీలోపు నియామకాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. దీంతో నామి నేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కనుంది. ఈ నేపథ్యం లో సిఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టి సినియర్ నాయకులు ఊరే లక్ష్మణ్ ఎమ్మెల్యే బాలు నాయక్ బాలు నాయక్ అనుమతితో ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి తన సేవలను గుర్తించి పార్టి నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం తను చేసిన సేవలను వివరించారు. సిఎం సానుకూలంగా స్పందించారని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కర్షక భగీరథుడు లోకసాని పద్మా రెడ్డికి
# ఉద్యాన రైతు పురస్కారం

- సాటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న పద్మా రెడ్డి
- గతంలో మూడుసార్లు ఉత్తమ రైతు అవార్డు కైవసం




వ్యవసాయం అంటే ఇష్టముండాలే కానీ.. బీడు భూమిలో కూడా బంగారం పండిచొచ్చు అని నమ్మిన కర్షక భగీరథుడు లోకసాని పద్మా రెడ్డికి ఉత్తమ ఉద్యాన రైతు పురస్కారం వరించింది. నల్గొండ జిల్లా కరువు కాటకాలతో కూడిన దేవరకొండ నియోజకవర్గంలో మారు మూల చందంపేట మండలం,పోలేపల్లి గ్రామానికి చెందిన రైతు లోకసాని పద్మా రెడ్డి శనివారం బెంగుళూరులో జాతీయ ఉద్యమ పరిశోధన మండలి సంస్థ డైరెక్టర్ టీకే బెహరా చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఉద్యాన కుంకుడు మొక్కల నర్సరీని పద్మా రెడ్డి ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ఉద్యాన శాఖ ఉత్తమ రైతు పురస్కారానికి సిఫార్సు చేసింది. దేశంలోనే ఉత్తమ రైతులకు పురస్కరించే మిలీనియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా పురస్కారం, వీటితోపాటు మూడుసార్లు ఉత్తమ రైతు అవార్డులు గతంలోనే కైవసం చేసుకున్నారు.అసాధారణ కృషితో విశేష ప్రయోగాలతో గత 50 ఏళ్ల నుండి సాగులో సరికొత్త మార్పులను ఆచరించి ముందుకు సాగుతూ..అలుపెరుగని రైతుగా పేరుగాంచి, సాటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న లోకసాని పద్మా రెడ్డికి రైతు విభాగంలో కేంద్ర ప్రభుత్వం 'పద్మశ్రీ' ప్రకటించాలని పలువురు కోరుతున్నారు.

జనంసాక్షి @ దేవరకొండ

# బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ

### బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికుల విజ్ఞప్తి



దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి సాయంత్రం సమయంలో బస్సులను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. వేసవి ఎండలు మొదలు కావడం, పెళ్లిళ్ల సీజన్ వల్ల హైదరాబాద్ వెళ్లడానికి ప్రయాణికుల రద్దీ పెరిగింది. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి ముఖ్యంగా సాయంత్రం వేళలో బస్సులు రద్దీగా ఉండడంతో కొండమల్లేపల్లి నుండి వెళు న్న ప్రయాణికుల జేబులకు చిల్లులు పడుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి సాయంత్రం సమయంలో బస్సుల సంఖ్యను పెంచి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనంసాక్షి @ దేవరకొండ



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొండమల్లేపల్లి, మార్చి 2 జనంసాక్షి :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల సిద్ధార్థ హైస్కూల్ తెలుగు మీడియం పాఠశాలలో 2000-2001 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం రోజున మండల కేంద్రంలోని సాగర్ రోడ్ లో గల కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించు కున్నారు. ఈ సందర్భంగా వివిధ హోదాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలలో గతంలో జరిగిన అల్లరి, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రధర్, రామకృష్ణ, యాదయ్య, పూర్వ విద్యార్థులు రూపేందర్, నాయిని అనిల్ రెడ్డి, రమావత్ రాములు నాయక్, బట్టు జంగయ్య, బూడిద శ్రీనివాస్ యాదవ్, వీరబోయిన రామాంజనేయులు, మణిపాల్ రెడ్డి, చెన్నగోని సుధాకర్, గీత, స్వాతి, షమీమ్, విజయలక్ష్మి, అనిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పి.ఏ.పల్లి,మార్చి 02(జనంసాక్షి)**
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 2007-2008 విద్యా సంవత్సరానికి చెందిన పి.ఏ.పల్లి ప్రగతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల మాంగల్య ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని, ఉపా ధ్యాయులతో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందో త్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భం గా ఆనాటి ప్రగతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపల్లి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరో హించి నప్పుడే విద్యను బోధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు నిజమైన ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యా యులుతంగేళ్ల వెంకట్ రెడ్డి,బొమ్మ వెంకటరమణ, నారాయణ, గణేష్, సరళ,శోభారాణి, విద్యార్థినీ,విద్యార్థులు శివారెడ్డి,మునావత్ రమేష్, పవన్ శర్మ,శిరీష, సునీత,అంజలి, నరేష్,సతీష్, ఆంజనేయులు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 15నిమిషాల ముందు నిబంధనను ఉపసహరించుకోవాలి..

### మట్టిపల్లి వెంకట్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి మార్చి 2 (జనంసాక్షి)**



ఈ నెల 5 నుండి జరిగే ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాల ముందు విద్యార్థులు వుండాలన్న ప్రభుత్వ నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని టిఆర్ఎస్ నేత నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నిబంధన తో లక్షలాది మంది విద్యార్దులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టారు,15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేయడం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి గురై హత్మహత్యాలు చేసుకునే ప్రమాదం ఉందని వారు అన్నారు ,రాష్ట్ర చరిత్ర లో ఎన్నడూ లేని ఇలాంటి నిబంధన లతో విద్యార్థులు పరక్షలకు దూరం అయ్యే ప్రమాదం ఉందని కావున లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధన ను తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో విద్యార్థుల నాయకులు మధు. జావిద్. మనీ. తేజ. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**◆మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



మిర్యాలగూడ, మార్చి 2 (జనంసాక్షి)
పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని అన్ని వార్డులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానికంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక జీవితాన్నిచ్చి మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్త్రీలకు ప్రత్యేకంగా ఈ క్లినిక్ లో వైద్య సేవలు అందించబడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు నాయకులు రవి నాయక్ గాదె పద్మ, గుంటోజు వీరాచారి, విష్ణు, భాస్కర్, అచ్చయ్య, లింగమ్మ, జ్ఞానేశ్వరి, రేణుక, సతీష్, సత్యనాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం కొత్త దిశ, హునర్ నుండి ఆత్మనిర్భర్ వైపు



### నల్గొండ జిల్లాలోనే తొలి హునర్ స్టూడెంట్ కనెక్ట్ సెంటర్ ప్రారంభం

**దేవరకొండ,మార్చి 02(జనం సాక్షి)**
భారతదేశంలోని మహిళలను ఆత్మనిర్భరంగా మార్చడానికి ఒక అద్భుతమైన ప్రయత్నంగా హునర్ ఆన్‌లైన్ కోర్సెస్ యొక్క సీఈవో నిష్టా యోగేశ్ యొక్క మార్గదర్శకత్వంలో ప్రారంభించిన హునర్ ఆన్‌లైన్ కోర్సెస్ ఇప్పుడు కొత్త విజయవంతమైన దిశలో ముందుకి సాగుతోంది. ఈ ప్రయత్నం అంగీకారం పొందిన భాగంగా, శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సుభాష్ రోడ్డులో తెలంగాణలో తొలి హునర్ స్టూడెంట్ కనెక్ట్ సెంటర్ ప్రారంభించారు. ఈ సెంటర్ మహిళలను ఆత్మనిర్భరత వైపు ఒక కీలకమైన అడుగు వేయడంలో సహాయపడుతుందని,ఈ కేంద్రం మహిళలకు హునర్ ఆన్‌లైన్ గురించి అవగాహన కల్పించడమే కాకుండా, వారి నైపుణ్యాలను పెంచడంలో కూడా సహాయపడుతుందని అన్నారు. అదేవిధంగా, మహిళలు ఈ కేంద్రంతో జతకొందరా ఇక్కడి ద్వారా తమను ఆర్థికంగా బలపర్చుకోవచ్చు అని తెలిపారు. హునర్ ఆన్‌లైన్ యొక్క మా కోర్సుల సహాయంతో భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మహిళలు ఇంట్లోనే ఫ్యాషన్, ఫుడ్, బ్యూటీ వంటి రంగాలలో తమ నైపుణ్యాలను పెంచుకుంటూ, స్థిరమైన ఆదాయం సాధించవచ్చు అని అన్నారు.
హునర్ ఆన్‌లైన్ కోర్సెస్‌లో 55కి పైగా ప్రభుత్వ ధృవీకృత కోర్సులు అందుబాటులో ఉన్నాయి, ఇవి మూడు నెలల నుండి ఆరు నెలల వరకు ఉన్నవి. ఈ కోర్సుల్లో చేరిన మహిళలు వారి సౌకర్యానికి అనుగుణంగా ఈ కోర్సులను పొందే అవకాశం పొందుతారు. అవును, హునర్ ఆన్‌లైన్ కోర్సెస్ ఇతర సంస్థలతో పోల్చితే చాలా కిఫాయితీగా ఉంటాయి. మూడు నెలల కోర్సు కేవలం 3,000 రూపాయలకు మరియు ఆరు నెలల కోర్సు 10,000 రూపాయలకు అందుబాటులో ఉంది. ఇప్పటివరకు, భారతదేశం మొత్తం లో 50,000కు పైగా మహిళలు ఈ కోర్సులను పూర్తి చేశారు మరియు చాలా మంది తమ స్వంత వ్యాపారాలను ప్రారంభించారు. ఈ ప్రయత్నంలో భాగంగా మహిళలు నెలకు 60,000 రూపాయల నుండి 1,00,000 రూపాయల వరకు ఆదాయం పొందుతున్నారు. హునర్ ఆన్‌లైన్ కోర్సెస్ తో నితా లుల్లా, శిల్పా శెట్టి కుమద్రా వంటి అనేక ప్రముఖ వ్యక్తులు కూడా జత కట్టారు, ఇవి ఈ ప్రయత్నాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. ఈ సందర్భంగా హునర్ ఆన్‌లైన్ కోర్సెస్ యొక్క సీఈవో నిష్టా యోగేశ్ చెప్పారు, “ఈ సెంటర్ మహిళలను వారి కలలను నెరవేర్చడానికి మరియు వారిని ఆత్మనిర్భరంగా మారే దిశగా సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హునర్ ఆన్‌లైన్ ద్వారా వారు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని, ఒక కొత్త దిశలో ముందుకి సాగగలరని పేర్కొన్నారు.

## ఘనంగా సిద్ధార్థ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**2000-2001 పదవ తరగతి విద్యార్థులు**

**సుమారు 60 మంది ఒకేచోట**

**నేటి సమాజంలో గుర్తింపు, గౌరవము ఉపాధ్యాయులవలనే వచ్చిందన్న పూర్వ విద్యార్థులు**

**ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**

**24 ఏండ్ల తర్వాత కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు**

**కొండమల్లేపల్లి, మార్చి 2 జనంసాక్షి :**



కొండమల్లేపలి సిద్ధార్థ హైస్కూల్ లో 2000-01 సంవత్సరము పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యా ర్థులు ఆదివారం స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని కె ఆర్ కె కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పుడు వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, గిఫ్ట్స్, మెమెంటులతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ప్రస్తుతం వారు సమాజంలో చేస్తున్న సేవలను, పనులను ఒకరికొకరు తెలియపరుచ ుకున్నారు. ఆరోజు వారికి ఉపాద్యాయూలు చేసిన బోధనతోనే మేము సమాజంలో ఈరోజు ఇంత మంచి స్థానాలలో ఉన్నామని గుర్తుచేసుకుని ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. 24 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే స్టేజి మీద కలుసుకోవడంతో వారు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనాడు విద్యఅందించిన ఉపాధ్యా యులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, చంద్రమౌళి, చక్రధర్, రామకృష్ణ, యాదయ్య, అంజనేలు, శ్రీను, వెంకటబాబుతో పాటు పూర్వ విద్యార్థులు జనార్ధన్, రాములు, దస్రు, పోలశ్రీను, యేకుల సురేష్, ముచ్చర్ల శ్రీను, వీరబోన రామాంజనేయులు, బూడిద శ్రీనివాస్, నాయిని అనిల్, సైదిరెడ్డి, బత్తుల జంగయ్య, రాజేశ్వర్ రెడ్డి, జగన్, వింజమూరి రాజు, రఘు , జీవన్ రెడ్డి , రూపేందర్ ప్రేమసుందర్ సపిడి శ్రీను, అరెడ్ల స్వాతి, మణిపాల్ రెడ్డి, విజయలక్ష్మి మోర శ్రీనివాస్, హరి, రవి, సుధాకర్, షమీమ్, పురుషోత్తం, స్వప్న, రవివర్ధన్, శోభా, ఆంబోతు రవి, మంగులాల్, అంజి, గీత, అనిత ,శిల్ప , శ్రీలత, శ్రీనివాస్ యాదవ్, షాహినీ, వెంకట్ రెడ్డి, అక్రమ్, రాజు నాయక్, సందీప్ రెడ్డి, గోవర్ధన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# కరువు కాటకాల నుండీ రైతాంగాన్ని కాపాడాలి..

**ఎకరానికి 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి..**

**పంట భీమా పథకాన్ని అమలు చేయాలి..**

**నెమ్మాది వేంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డిమాండ్**

పెన్ పహాడ్, మార్చి 02 (జనంసాక్షి) :
శ్రీరామ్ సాగర్ ఆయకట్టు పరిధిలోనీ వరి పంటలకు కు సకాలం లో వారాభంది నీటిని విడుదల చేయడం లో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిగా విపలమైయ్యారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా నీరు చివరి ఆయకట్టు వరకు వస్తున్నాయని ఆశ పడ్డ రైతాంగానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి నుండి మే నెల వరకు ఎండలు మండే పరిస్తితి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో పట్టణ స్థాయి నుండి గ్రామీణ ప్రాంతాలలో కూడా త్రాగు నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు.. ప్రతి పక్ష పార్టీ లుగా ఉన్న బిజెపి, బీ ఆర్ ఎస్ పార్టీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడమే తప్ప కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టడం లో పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు.రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని యాదగిరి రావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు షేక్ సైదా, జె నర్సింహ రావు, దనియాకుల శ్రీకాంత్ , మద్దెల జ్యోతీ, జూలకంటి విజయ లక్ష్మి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకురాలు మేకన బోయిన సైధమ్మ, ఖాజాభి, సుశీల తదితరులు పాల్గొన్నారు..

## శ్లోక స్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే వరకు విశ్రమించవద్దని శ్లోక ది స్కూల్ చైర్మన్ మారం వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూ కలెక్టరేట్ రోడ్డులో గల శ్లోక స్కూల్ లో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా




ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షలు అంటే భయాన్ని వీడనాడాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటు ్టకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ చెందిన 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.రెండు దశాబ్దాల తర్వాత నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యార్థులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు హనుమంతరావు, శ్రీధర్ రెడ్డి, షాబుద్దీన్, అన్నపూర్ణ, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, కుశలవ రెడ్డి, పూర్వ విద్యార్థులు లక్ష్మణ్, నరేష్, శ్రవణ్, మీలా వంశీ, జీవన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను కూడా ఉచితంగానే అందజేస్తున్నామని సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు అన్నారు.సువెన్ ఫార్మా వారి సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సువెన్ ఫార్మా పక్కన గల భరోసా సెంటర్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని సువెన్ ఫార్మా కంపెనీ పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. సూర్యాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువమంది డయాబెటిస్, బీపీ లాంటి జీవనశైలి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్య విషయంలో ఇలాంటి వ్యాధులు కొంచెం కలవరం పెట్టడం బాధాకరమన్నారు.పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య



నియమాలను పాటిస్తూ నిత్యం వ్యాయమాన్ని చేస్తూ రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం సువెన్ ఫార్మా నిరంతరం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.ప్రతి వైద్య శిబిరంలో నెలకు సరిపడా మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైకనాలజిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాలుగా పరీక్షలు ఉచితంగా జరుపుతున్నామని వివరించారు. ప్రజల ఆరోగ్యం కోసం సువన్ ఫార్మా చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకొని కోరారు.ఈ కార్యక్రమంలో సిఎస్ ఆర్ ఇన్చార్జి పిఎస్ఎన్ మూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ వరప్రసాద్ రెడ్డి, హెచ్ఆర్ హెడ్ వెంకట రమణ, పీవీ రమణ,ఎంవి రమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్, సువెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

**మలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే వైద్యం**

**వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా మందుల పంపిణీ**

**కొండమల్లేపల్లి, మార్చి 2 (జనంసాక్షి) :**
బిగ్ టీవీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో పసునూరి యుగేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. బిగ్ టీవీ మెగా మెడికల్ క్యాంపులో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 202 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపులో 20 మందితో కూడిన వైద్య బృందం పాల్గొనగా రాండమ్ బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, ఈసీజీ, 2 డి ఏకో, బోన్ మినరల్ డెన్సిటీ, కంటి, దంత పరీక్షలు తోపాటు కార్డియాలజీ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ జనరల్ పీడియాట్రిషన్ విభాగాలకు సంబంధించిన ప్రముఖ వైద్యులచే ఉచిత పరీక్షలు



నిర్వహించారు. వారితో పాటు 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున క్యాంపులో వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ తో నెలరోజుల వ్యవధి లోపు వస్తే ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని దిల్ షుక్ నగర్ కు చెందిన హాసన్ కంటి వైద్య సిబ్బంది తెలిపారు. అనంతరం ఒక్కొక్కరికి ఐదు రోజులకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గ పరిధిలో హైదరాబాద్ మలక్ పేట్ కు చెందిన కార్పొరేట్ హాస్పిటల్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం, కార్పొరేట్ వైద్యాన్ని అందించడం పట్ల స్థానికులు బిగ్ టీవీ యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో బిగ్ టీవీ ముందుకు సాగాలని, ఇంకా పెద్ద ఎత్తున మెగా మెడికల్ క్యాంపులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, బిగ్ టీవీ దేవరకొండ డివిజన్ రిపోర్టర్ కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, మలక్ పేట్ యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, క్యాంపు ఇంచార్జీ శ్రీధర్, వైద్య బృందం తో పాటు లింగం, సాయి, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

● ఘనంగా బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల గ్రామర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా బ్రిలియంట్ కల్చరల్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్ డైరెక్టర్ జెడివి ప్రసాదరావు మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థలలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్దే లక్ష్యంగా విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షలంటే భయాన్ని వదిలేయాలని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ రెడ్డి, ఇంచార్జ్ మల్లికార్జున్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిఆర్ వివేకవాణి పాఠశాల

# వార్షికోత్సవ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జిఆర్ వివేకవాణి పాఠశాల 9వ వార్షికోత్సవ వేడుకలు, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ మాట్లాడుతూ పాఠశాలను స్థాపించి విజయవంతంగా 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ గుడిమల్ల స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. గత సంవత్సరం మాదిరిగానే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, మంచి మార్కులు ర్యాంకులతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా ప్యాకేజ్లు పంపిణీ

**పండుగను అందరూ సుఖశాంతులతో జరుపుకోవాలి**

**దేవరకొండ, శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ, మర్చి 02 (జనంసాక్షి)** రంజాన్ పండుగను అందరూ సుఖశాంతులతో జరుపు కోవాలని, పేదలను ఆదుకోవడంలోనే మధురాను భృతి కలుగుతుందని ప్రతి ఒక్కరు సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచించారు. ఆదివారం రంజాన్ మాసం ప్రారంభం సందర్బంగా డిండి మండలం ఎర్రారం గ్రామపంచాయతీలో పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ప్యాకేజిలను వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ఉపవాసలు ఉండి, దానధర్మాలపై శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మీ, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేంకటేశ్వర రావు, అబ్దుల్ ఖభీర్, దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ యూనుస్ మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ కరిముల్లా, మహమ్మద్ షఫీఉల్లా, మహమ్మద్ సనవుల్లా, బొడ్డుపల్లి లక్ష్మయ్య, శీమర్ల చిన్న ఇద్దయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల టీ టిడిపిలో మల్లన్న చేరాలని ఆకాంక్ష

## టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్



**మిర్యాలగూడ మార్చి 2 (జనంసాక్షి)** తెలంగాణలో బీసీలని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం బీసీలకొరకు పాటుపడుతున్న త తెలుగుదేశం పార్టీలో తీన్మార్ మల్లన్న ఇతర బీసీ నాయకులు అందరూ చేరి బిసి రాజ్యాధికారం సాధనకు తోడ్పాటు కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆకాంక్షించారు. దశాబ్దాల కాలం నుంచి బిసి రాజ్యాధికారం కోసం ఎంతమంది పోరాటాలు చేసిన రాజకీయంగా రెడ్డి , వెలమ వంటి అగ్రకులాల చేతిలో ఉన్నటువంటి పార్టీలో ఉండటంవల్ల బిసి రాజ్యాధికారం సాధించలేకపోతున్నామన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీతోనే బీసీ రాజ్యాధికారం సాధ్యమవు తుందన్నారు. అందుకని అగ్రకుల పార్టీలో ఉన్న నాయకులు, బహిష్కృత నాయకులు, బీసీ నాయకులు అందరూ ఒక్కతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ ద్వారా బీసీ రాజ్యాధికారం సాధించాలని ఆశభావం వ్యక్తం చేశారు.

## భీమ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**పాల్వంచ, మార్చి 2 (జనంసాక్షి) :** భీక్ష దీక్ష పోస్టర్‌ను పాల్వంచలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు జైభీమ్ రవీందర్ స్వేరో ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య స్వేరో హాజరు కాగా ఆయన చేతుల మీదగా భీమ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. అనంతరం జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు మార్చి 15న గౌరవ మాన్యవర్ కాన్షీరాం జయంతిని పురస్కరించుకొని మహనీయులను స్మరించుకునే దీక్ష వేడుకల్లో భాగంగా భీమ్ దీక్ష ప్రారంభ సభను నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా వస్తున్నారని కావున జిల్లాలోని స్వేరోస్ మరియు ఆర్ఎస్పీ అభిమానులు, ప్రతి పల్లె , ప్రతి ఇల్లు కదిలి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోనాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ స్వేరో, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మంజూర్ అలీఖాన్, తెలంగాణ ఉద్యమకారుడు ఇజ్జగాని రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి దేవి లాల్ నాయక్, సీనియర్ స్వేరోనాయకులు శేషు, లాయర్ అశోక్, జిల్లా స్వేరోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలి

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల(జనంసాక్షి) :** రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన బీసీ యువజన సమాఖ్య సమావేశంలో బీసీ యువ నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ. శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు బీసీల అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని హామీ ఇచ్చి ఉన్నారని, కానీ గత బడ్జెట్లో కేవలం 9,700 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అందులో కనీసం సగం కూడా ఖర్చు చేయలేదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న విధానాన్ని అభినందిస్తున్నామని అలాగే కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రధానంగా మూడు లక్షల రూపాయలలోపు వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలకు బీసీ బంద్ పథకాలను వర్తింపజేసి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని అన్ని మండల కేంద్రాల్లో చేతివృత్తుల వారైన కమ్మరి,కుమ్మరి, వడ్రంగి,స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులు,రజకులు,చేనేత కార్మికులకు 50 దుకాణాలతో కూడిన షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి వృత్తి బజారులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ యువ నాయకులుకొమర్రాజు వెంకట్, దూపాటి అనిల్, నక్క వెంకట్, ఎస్కె పుల్లీ సాహెబ్ ఉన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, పిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ వీల్ కేర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె అని అన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో ప్రారంభిస్తున్న ఏ వ్యాపారానికైనా మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన రాయల్ వీల్ కేర్ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు. అనంతరం నిర్వాహ కులు మహమ్మద్ అదిల్ పాషా, మహమ్మద్ ఇరిష్ పాషా మాట్లాడుతూ లేటెస్ట్ మిషన్ లతో తాము ప్రారంభించిన రాయల్ వీల్ కేర్ ద్వారా అందించే సేవలను, కార్ సర్వీసింగ్ ను వినియోగించుకుని తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్,జహీర్, ప్రొప్రైటర్ మహమ్మద్ అదిల్ పాషా, మహమ్మద్ ఇరిష్ పాషా, సైదా ఖాన్ పఠాన్, ఖమర్ పాషా, సలీం పాషా, ఖాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**బూర్గంపహాడ్ మార్చి 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామం, గ్రామ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపు నందు జనరల్ మెడిసిన్ (ఎం డి) నిపుణులైన డాక్టర్ నీరజారెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు (పీడియాట్రిషన్. ఎండి) శ్రీకాంత్ రెడ్డి పాల్గొని వారి వైద్య సేవలు అందించారు. రోగులకు బిపి షుగర్ వంటి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్ నందు పరిసర ప్రాంత ప్రజలు సుమారు 200 మంది కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితంగా అందజేశారు. రోగులకు వ్యక్తిగత శుభ్రతను పరిసరాల శుభ్రతను తెలియజేసి వారికి తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, గోవింద్ రెడ్డి, పోడియం నరేందర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో కోత కాలపు పండుగ వేడుకలు



**చంద్రుగొండ ,మార్చి 2( జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చిలో ఆదివారం కోతకాల పండుగ వేడుకలు పాస్టర్ రెవరెండ్ ఆండ్రోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగభూపాలెం పాస్టర్ జి జాన్ శ్రీనివాసు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనుసరిస్తున్న బైబిల్లో పొందుపరచిన విధంగా దశమ భాగము దేవునికి సమర్పించే విధంగా క్రైస్తవ సోదరులకు బోధించినారు. సంవత్సర కాలంలో రైతులు తన భూమిలో పండించిన పంటలు అన్నింటిలోనూ దేవునికి సమర్పించే దశమ భాగము దేవునికి సమర్పించే పండుగ వేడుకలు కావడంతో ఈ ఏడాది కూడా క్రైస్తవ విశ్వాసులు దేవునికి దశమ భాగం సమర్పించి వారి విశ్వాసాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డి టెన్ వరికూటి యోహాను, సింగభూపాలెం పాస్టర్ నెంబర్ తీట్ల కెపా, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

**తుంగతుర్తి మార్చి 2 (జనంసాక్షి) :** కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల పరిధిలోని మంచ్య తండాలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వరాల మంచ్యతండాకి చెందిన లాకావత్ లాల్ సింగ్ కు సంబంధించిన గొర్రెలు రాత్రి ఇంటి వద్ద కర్రలతో ఏర్పాటు చేసిన గొర్రెల మందలోకి చొరబడ్డాయి. దీంతో కుక్కలు 10 గొర్రెల పై దాడి చేసి చంపేశాయి. సుమారుగా రూ. 1లక్ష నష్టం వాటిల్లిందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.



## జయ పాఠశాలలో ఘనంగా జయ సృష్టి-2025 సైన్స్ ఫెయిర్








**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి-2025 పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసీ నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బై రిమోట్, ఫుడ్ కోర్ట్, స్పేస్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంపులో తల్లిదండ్రులు తమ పిల్లలచే పరీక్షలు చేయించుకుని తమ పిల్లలను డాక్టర్లుగా చూసి ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట ఎంఈఓ శేషగాని శ్రీనివాస్, సెక్టోరియల్ ఆఫీసర్ జనార్ధన్ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జయ సృష్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్‌లో అంబరాన్ని అంటిన సంబరాలు







**ఖమ్మం, (జనంసాక్షి ) :**
రెజొనెన్స్ (శ్రీనగర్)లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక అంబరాన్ని తాగింది. కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 10 వ తరగతి విద్యార్థుల "వీడ్కోలు వేడుక" పిల్లల నృత్యాలు, ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావిసమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను, క్రమశిక్షణ, సాంకేతికత, సృజనాత్మకత, పఠనాసక్తి, శారీరక, మానసిక నైపుణ్యాల విషయంలో రాజీ పడకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాలంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు "వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ 10వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటూ చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిచారు. విద్యార్థులు నిబద్దత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ మంచి మార్కులతో అందరూ 10వ తరగతిలో మంచి మార్కులను సాధించాలని సూచించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థుల వేడుకలో "కరణంగారి వీధి" సినిమా బృందంలోని హీరో కిట్టు మరియు దర్శకనిర్మాతలు పాల్గొని విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నామని తెలియజేసి విద్యార్థులను అలరించి ఉత్సాహపరచి విద్యార్థుల ఆటపాటలను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆకర్షించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

## రంజాన్ మాసంలో హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయం



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ మాసంలో హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని,జిల్లా కేంద్రంలో పిఎస్ఆర్ సెంటర్ లో అరేబియన్ హలీమ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని పిఎస్ఆర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ది అరేబియన్ హలీమ్ అండ్ హరీస్ సెంటర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఉపావాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులు హలీమ్ సెంటర్ కు వచ్చి రుచికరమైన హలీమ్,హరీష్ ను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్, పోలగాని బాలు గౌడ్, వేములకొండ పద్మ, జహీర్, నాగుల వాసు,పందిరి మల్లేష్, ఆలేటి మాణిక్యం, మాద నవీన్, చింత వెంకన్న, గద్దల శిరీష, బొజ్జ సంజయ్, నిర్వహకులు షేక్ గౌస్, సయ్యద్ మియాజుద్దిన్, మెహనాజ్, జాని, రఫి, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలి

- మిర్చి క్వింటాను రూ.25 వేలకు కొనాలి : సీపీఐ(ఎం) డిమాండ్
- మిర్చి కల్లాలలో రైతులను కలిసిన సీపీఐ(ఎం) నాయకులు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం

**రఘునాథపాలెం, (జనంసాక్షి) :**
గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న మిర్చి రైతులను ఆదుకునేందుకు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్కెఫెడ్ ద్వారా క్వింటాలు రూ.25 వేలకు కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం డిమాండ్ చేశారు. రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలోని మిర్చి పంట కల్లాలను సీపీఐ(ఎం) నాయకులు ఆదివారం ఉదయం సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు సీపీఐ(ఎం) నాయకులతో మాట్లాడుతూ తమకు గిట్టుబాటు ధరలు రావడం లేదని గత ఏడాది కన్నా ఈ ఏడాది ధరలు సగానికి సగం పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది గరిష్టంగా క్వింటాలుకు రూ.20 వేలు లభించగా ఈ ఏడాది గరిష్టంగా రూ.13,500 మాత్రమే వస్తుందన్నారు. ఎకరాకు రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామని తెగుళ్ల వల్ల దిగుబడులు తగ్గాయని క్వింటాలు ధర రూ. 25 వేలకు తగ్గితే తమకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి రైతులను ఆదుకునేందుకు



ప్రభుత్వం వెంటనే నాఫెడ్, మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధ్కెర్యం వుండాలని అందరం కలసి పోరాటం చేద్దామని వారు రైతులకు తెలియజేశారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 3న జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్ దొంగల తిరుపతిరావు షేక్ మీరా సాహెబ్, రఘునాథపాలెం మండల కమిటీ సభ్యులు పటాన్ రహీం ఖాన్,నల్లమోతు నాగయ్య, కనగంటి తిరపయ్య, గుగులోత్ కుమార్, బానోత్ నాగేశ్వరరావు, కూచిపూడి నరేష్, షేక్ అబ్దుల్, హరి నాయక్, చింతగుర్తి గ్రామ సర్పంచ్ మెంటెం రామారావు, మాజీ సొసైటీ సభ్యులు తాతా వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎయిర్పోర్ట్‌కు నిధులు కేటాయించడం పట్ల హర్షం

### కత్తుల నరేష్.. బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్



**తుంగతుర్తి మార్చి 2 (జనంసాక్షి)**
వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రెండు వందల ఐదు కోట్ల రూపాయలు కేటాయించడం పై బిజెపి సూర్యాపేట డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ హర్షం వ్యక్తం చేసారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఇది తెలంగాణ రాష్ట్ర వరంగల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన కానుక అని తెలిపారు. ఎయిర్ పోర్టు కు నిధులు కేటాయించడం వల్ల తెలంగాణ రాష్ట్రము లో వరంగల్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు,ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు ఒకపక్క కేటాయిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు నిధులు కేటాయించడం లేదని ఆరోపించడం సబబు కాదన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. ఇంతకు ముందు నిజామాబాద్ కు సంక్రాతి కానుకగా పసుపు బోర్డు ప్రకటించడం తెలంగాణ గర్వకారణం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలు ప్రధాని కి ఎంతో రుణ పడి ఉంటారని అన్నారు ప్రతిపక్షాలు భారతీయ జనతా పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ పై అర్థం లేని ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.

# రంజాన్ నెల ఆరంభం

**మునగాల, మార్చి 02(జనంసాక్షి):**
రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం. ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల. రంజాన్ నెలలో ముస్లింలు ఉపవాసం ఉంటారు, ప్రార్థనలు చేస్తారు, దానధర్మాలు చేస్తారు. ఈ నెలలో ఖురాన్ అవతరించిందని ముస్లింలు నమ్ముతారు.

**రంజాన్ నెల ప్రాముఖ్యత**

**ఉపవాసం (రోజా)**
రంజాన్ నెలలో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. ఉపవాసం స్వీయ నియంత్రణ, ఓర్పు, దేవుని పట్ల భక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది పేదవారి ఆకలి బాధను అర్థం చేసుకోవడానికి, వారి పట్ల కరుణ చూపడానికి సహాయపడుతుంది.

**నమాజ్ ప్రార్థనలు**
రంజాన్ నెలలో ముస్లింలు ఎక్కువ సమయం ప్రార్థనలు చేస్తారు.ఖురాన్ పఠనం, తరావీహ్ వంటి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.ఇవి దేవునితో అనుబంధాన్ని పెంచుకోవడానికి, ఆధ్యాత్మికంగా బలపడటానికి సహాయపడతాయి.

**దానధర్మాలు (జకాత్)**
రంజాన్ నెలలో పేదవారికి, అవసరమైన వారికి దానధర్మాలు చేయడం చాలా ముఖ్యం. జకాత్ అనేది ఇస్లాంలోని ఐదు మూలస్తంభాలలో ఒకటి.
ఇది సమాజంలో పేదరికాన్ని తగ్గించడానికి, సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుంది.

**ఖురాన్ అవతరణ**
ఖురాన్ ఈ నెలలోనే అవతరించిందని ముస్లింలు నమ్ముతారు. ఈ నెలలో ఖురాన్ పఠనం, అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు.ఖురాన్ మానవాళికి మార్గదర్శకంగా భావిస్తారు.

**దానధర్మాలు ఎందుకు చేస్తారు**
దానధర్మాలు చేయడం ద్వారా పేదవారికి సహాయం చేయవచ్చు. ఇది సమాజంలో పేదరికాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. దానం చేయడం ద్వారా దేవుని అనుగ్రహం పొందవచ్చు.ఇది సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.రంజాన్ నెల ముస్లింలకు ఆధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనది. ఇది స్వీయ నియంత్రణ, దాతృత్వం, దేవుని పట్ల భక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది.



# పుచ్చకాయ లోని గుణాలు.. నీరే కాదు.. పోషకాల గని

◆పుచ్చకాయ అత్యంత సులువుగా జీర్ణమవుతుంది ◆రక్తపోటును అదుపులో ఉంచుతుంది



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పుచ్చకాయ శరీరానికి కావలసినన్ని విటమిన్లు అందించడంతో పాటు, అత్యంత సులువుగా జీర్ణమవుతుంది. పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా పుచ్చకాయలను అందరూ ఇష్టంగా తింటారు. దీనిలో మూడింట ఒక వంతు క్యాలరీలు మాత్రమే ఉండడం వల్ల శరీరం బరువు పెరిగే అవకాశం లేదు. ఒకవిధంగా పోషకాల గని ఇది.పుచ్చకాయలో 92 శాతం నీరు ఉండడం వల్ల వేసవిలో ఇది శరీరానికి కావాల్సిన చల్లదనాన్ని ఇస్తుంది. దాహార్తి నుంచి రక్షిస్తుంది. 21 శాతం సి-విటమిన్, 18 శాతం ఏ-విటమిన్, 5 శాతం పొటాషియంతో పాటు బి- 1, బి-5, బి-6 విటమిన్లు 3 శాతం దాకా ఉంటాయి. దీనిలో క్యాల్షియం నిల్వలు కూడా ఎక్కువే.పుచ్చకాయలో వ్యాధినిరోధక శక్తినీ, గుండె ఆరోగ్యాన్నీ, కంటి, చర్మం ఆరోగ్యాన్నీ పరిరక్షించే కెరొటనాయిడ్లు ఉంటాయి. శ్వాసకోశాలను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, కేన్సర్ నిరోధకంగా పనిచేసే బీటా కెరోటిన్లు కూడా అవసరమైన మోతాదులో ఉంటాయి.దీనిలోని లైకోసిన్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుతుంది.రక్తనాళాలు గట్టి పడి, బిగుసుకుపోకుండా కూడా కాపాడుతుంది. మెదడును శక్తివంతంగా మార్చడం ద్వారా మతిమరుపును కలిగించే అల్జీమర్ వ్యాధిని నిరోధిస్తుంది. ఇందులోని సిట్రులిన్ లైంగిక శక్తిని పెంచుతుంది. వృద్ధాప్యంలో వచ్చే కంటి సమస్యలను కూడా నివారిస్తుంది. దీనిలో కుకుర్ బిటాసిన్-ఇ శరీరంలో వాపులు రాకుండా నివారిస్తుంది.వాటర్ మిలన్‌లోని సిట్రులిన్ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ నిల్వలను పెంచుతుంది. ఇది రక్తనాళాలను విశాలం చేయడం ద్వారా రక్తపోటును తగ్గిస్తుంది. ఇందులోని మెగ్నీషియం, పొటాషియం గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. దీనిలో సమృద్ధిగా లభించే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో తిరుగాడే హానికారక ఫ్రీర్యాడికల్స్‌ను అణచివేయడం ద్వారా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విటమిన్- ఏ సరిపడా ఉండడం వల్ల ఇది చర్మం, కేశ సంరక్షణలో బాగా తోడ్పడుతుంది. ఎండాకాలం జుత్తుకు కావాల్సిన తేమను అందిస్తుంది. పీచుపదార్థం ఎక్కువగా ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.